## ఫ్యామిలీమ్యాన్



కుటుంబ విలువలకు కేసీఆర్ ప్రాధాన్యం ఇస్తారు. భార్య శోభమ్మ అంటే బాగా గౌరవిస్తారు. తొమ్మిది మంది ఆడపడుచులు, పెద్ద సంసారాన్ని ఆమె నడిపించిన తీరును ఆయన తరచూ ప్రస్తావిస్తారు. 'నేను చేతులెత్తి నమస్కరించాల్సి వ్యక్తి నా భార్య' అని కేసీఆర్ అనడం ఆమె పట్ల ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తుంది. శోభమ్మకు చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఎన్నికల ప్రచారం పూర్తయి ఇంటికి చేరుకోగానే ముందుగా ఆమె దగ్గరికి వెళ్లి పలకరించడం రివాజు. ఎంత బిజీగా ఉన్నా.. ఫ్యామిలీకి ఎంతోకొంత టైమ్ కేటాయిస్తారు. ప్రతిరోజూ మనవడు, మనవరాలి గదికి వెళ్లి వారిని పలకరిస్తారు. ఇలా ఉండాలి, ఇలా ఉండొద్దని వాళ్లకు అర్థమయ్యేలా నాలుగు మంచిమాటలు చెబుతుంటారు. ఇంకా చెప్పాలంటే ఈ ఉక్కు మనిషి.. పర్ఫెక్ట్ ఫ్యామిలీమ్యాన్!

## ఆరోగ్య'మస్తు'

కేసీఆర్ వయసు, శరీరం ఆయన్ను ఇప్పటివరకు ఇబ్బంది పెట్టలేదు. పరిపూర్ణ ఆరోగ్యవంతుడు. ఆత్మశక్తి గొప్పది. ఇటీవల జరిగిన ప్రమాదం నుంచి ఇంత త్వరగా కోలుకుంటారని ఎవరూ అనుకోలేదు! కోలుకోవడమే కాదు.. మరో పోరాటానికి ఉద్యుక్తుడు అవుతున్నారు. ఆయన ఆరోగ్య రహస్యం మితాహారం. నిద్ర, ఆహారం విషయంలో పక్కాగా ఉంటారు. సమయానికి వేసుకోవాల్సిన



ట్యాబ్లెట్లు గుర్తుచేసి మరీ తీసుకుంటారు. ఆయన చుట్టూ ఒక ఆరా ఉన్నట్టు అనిపిస్తుంటుంది. అందులోకి అంత తేలిగ్గా చొరబడటం అందరికీ సాధ్యం కాదు. ఒక్కసారి దగ్గరైతే.. అందులోంచి బయట పడలేం. అంతగా అభిమానించి, గుండెల్లో పెట్టుకుంటారు. ఆ స్వచ్ఛత కూడా ఆయన ఆరోగ్య విజయానికి ఒక కారణం కావచ్చు. మనసు బావుంటే, శరీరమూ బావున్నట్టే.

## వ్యక్తిగతం



| | |
|---|---|
| **పేరు** | : కల్వకుంట్ల చంద్రశేఖర రావు అందరికీ కేసీఆర్, అత్యంత సన్నిహితులకు శేఖరన్న |
| **తల్లిదండ్రులు** | : దివంగతులు కె.వెంకటమ్మ, కె.రాఘవరావు |
| **కుటుంబం** | : భార్య శోభ, కొడుకు రామారావు (కేటీఆర్), కూతురు కవిత |
| **స్వగ్రామం** | : చింతమడక (సిద్దిపేట మండలం) |
| **పుట్టిన తేదీ** | : 17 ఫిబ్రవరి, 1954 |
| **చదువు** | : బి.ఎ (తెలుగు సాహిత్యం), ఎం.ఎ |
| **రాజకీయ చరిత్ర** | : 1985లో మొదటిసారి సిద్దిపేట నుంచి అసెంబ్లీకి ఎన్నిక. 1985, 89, 94, 99, 2001 (ఉప ఎన్నిక) వరుస విజయాలు. 2004లో కరీంనగర్ నుంచి ఎంపీగా తొలిసారి గెలుపు. 2006, 08 (ఉప ఎన్నికలు) ఎంపీగా విజయం, 2009లో మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలుపు. యూపీఏ-1 ప్రభుత్వంలో కార్మికశాఖ మంత్రిగా సేవలు. 2014, 18, 23 గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం. 2014-23 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు. |